క్లుప్తంగా

ఉద్యోగాలకు ఎంపిక



విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

ప్రొద్దుటూరు కల్చరల్ : మండల పరిధిలోని సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు బెంగళూరుకు చెందిన కారిజో ఎడిటెక్ కంపెనీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించారు. బీటెక్ ఫైనలియర్, ఎంబీఏ విద్యార్థులు నిఖిత, సనార్ఫిన్, ముఖేష్, దివ్యశ్రీ, కౌసర్‌నయూమ్, సంధ్య, గైబున్నిసా బేగంలు బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్ ఉద్యోగాలు పొందారు. వీరికి ఏడాదికి 4 లక్షల వేతనం ఇస్తారని టీపీఓ సునీల్ తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్ పాండురంగన్‌రవి, చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకుమార్‌రెడ్డిలు అభినందించారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లె శ్రీవీరభద్రస్వామి దేవస్థాన సన్నిధిలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వీరభద్రస్వామికి ఆలయ పండితులు, అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు మైదుకూరు పార్వతినగర్‌కు చెందిన కొండపల్లి వీరభద్రయ్య, సతీమణి సరోజమ్మ, పెరుగు కృష్ణయ్య, సతీమణి సరోజమ్మ కుటుంబీకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మారుతి ప్రసాద్, మాజీ చైర్మన్ వీరారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మేకల బాబు, టీడీపీ నాయకులు నారాయణ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, గంజికుంట ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


పురస్కారం



పురస్కారం అందుకుంటున్న ఖాసింవల్లి

కలసపాడు : మండలంలోని చింతలపల్లె దళితవాడ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుగా పని చేస్తున్న పోరుమామిళ్ళ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, జెవీవీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసింవల్లి సోమవారం విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పసుపులేటిశంకర్, కన్నడ నటి పంకజ చేతుల మీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం సాహిత్య, సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గణగళ్లవిజయకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. విద్య, సామాజిక రంగాల్లో ఖాసింవల్లి చేస్తున్న కృషికి ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. విద్యార్థులను సెలవు దినాలలో గ్రంథాలయాలకు రప్పించి వారిలో పుస్తక పఠనాభిలాషను పెంపొందిస్తున్నందుకు గత ఏడాది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉషారాణి, కార్యదర్శి అమీరుద్దీన్, డీఈఓ రాఘవరెడ్డిల చేతులమీదుగా ఘన సన్మానం పొందారు. ఖాసింవల్లికి జాతీయ అవార్డు ప్రదానం చేయడం పట్ల జెవీవీ నాయకులు దేవదత్తం, ఇన్నయ్య, ఆఫ్రిది, దాదాపీర్, గఫార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఆశీర్వాదం



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

బద్వేలు అర్బన్ : పట్టణంలోని అబ్బరాతివీధికి చెందిన వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు సింగసానిశివయ్య ఆహ్వానం మేరకు సోమవారం నూతన వధూవరులైన సింగసానిరాజేష్, భవాని దంపతులను కడప ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు ఆశీర్వదించారు. ఈ నెల 16న వారి వివాహం జరుగగా అప్పట్లో హాజరు కాలేని ఎంపీ సోమవారం శివయ్య ఇంటికి వెళ్లి వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయ కర్త కె.రమణారెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు భూ రీ సర్వేపై సభ

బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లేపల్లె పంచాయతీలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి భూ రీసర్వేపై గ్రామాల ప్రజలతో రెవెన్యూ అధికారులు గ్రామ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వీఆర్వో తెలిపారు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్‌ఐ, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు. రీ సర్వేపై సమస్యలు ఉంటే వినతి పత్రాలు ఇవ్వాలన్నారు.

నిరుపయోగంగా రైతు బజార్

- 25 సెంట్లలో రూ.50 లక్షలతో నిర్మాణం
- దెబ్బతింటున్న భవనాలు
- వినియోగంలోకి తీసుకురావడంపై అధికారులు చొరవ చూపాలి



మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన రైతు బజార్

ప్రొద్దుటూరు : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్మించిన రైతు బజార్ నిరుపయోగంగా మారింది. ఈ భవనాన్ని అధికారులు సద్వినియోగం చేసుకునే పరిస్థితిలో లేరు. ప్రొద్దుటూరు పట్టణానికి సంబంధించి రైతు బజార్ అంటూ ప్రత్యేకంగా లేదు. ఈ కారణంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సుమారు రూ.50 లక్షలు వెచ్చించి మార్కెట్ యార్డు ఆవరణలో రైతు బజార్ నిర్మించారు. గత ఏడాది అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రైతు బజార్‌ను ప్రారంభించారు. నిర్వహణ లోపం కారణంగా కొద్ది రోజులకే రైతు బజార్ మూతపడింది. సమీపంలోనే కూరగాయల మార్కెట్ ఉండటంతో.. ప్రజలు ఎవ్వరూ రావడం లేదని, ఈ కారణంగానే మూసివేశామని అధికారులు చెబుతున్నారు. సుమారు 25 సెంట్ల విస్తీర్ణంలో నిర్మించిన రైతు బజార్ నిరుపయోగంగా మారడంతో నిర్మాణం క్రమేణా దెబ్బతింటోంది.

ఆదాయం కోల్పోతున్నా..

రైతు బజార్‌ను సక్రమంగా నిర్వహించడం, లేదా ఇతర వ్యాపారాలకు సంబంధించి వినియోగించడం చేయాలని ప్రజలు కోరుతున్నారు. నెలలు గడుస్తున్నా అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. తద్వారా పెట్టిన డబ్బు వృథా కావడంతోపాటు ప్రతి నెలా ఆదాయం కూడా కోల్పోతున్నారు. మార్కెట్ కమిటీ అధికారులు, పాలకులు సమీప ప్రాంతాల రైతులతో చర్చించి రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. వాస్తవానికి ప్రతి రోజు పెద్ద సంఖ్యలో రైతులు మార్కెట్‌కు తెచ్చి కూరగాయలు అమ్ముకుంటున్నారు. చర్యలు తీసుకుంటే తాము పండించిన ఉత్పత్తులను రైతులు నేరుగా అమ్ముకొని లభం పొందవచ్చు. దీంతో రైతులకు, వినియోగదారులకు ఉపయోగకరంగా ఉంటుంది.

కమిషనర్‌కు లేఖ రాశాం



రైతు బజార్ నిర్వహణపై మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు లేఖ రాయడం జరిగింది. వ్యాపారం లేకపోవడంతోనే రైతు బజార్ మూతపడింది. ఇదే విషయాన్ని కమిషనర్‌కు లేఖలో వివరించాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతు బజార్ నిర్వహణపై చర్యలు తీసుకుంటాం.

– రత్నరాజు, మార్కెట్ కమిటీ కార్యదర్శి, ప్రొద్దుటూరు

పోలీసు అమర వీరులకు ఘన నివాళి



అమరవీరులకు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

మైదుకూరు : పట్టణంలోని ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌బీ సురేష్ బాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ ఆధ్వర్యంలో విద్యార్థులు చత్తీస్‌ఘడ్ మిజాపూర్ ఇండో టిబెట్ బోర్డర్‌లో నక్సల్స్ అమర్చిన మైనింగ్ బాంబ్ ఘటనలో వీరమరణం పొందిన వీర జవాన్ రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. సంతాప సూచికంగా కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. బద్వేలులో ఇంటర్ విద్యార్థిని దస్తగిరమ్మను ప్రేమ పేరుతో వేధించి, పెట్రోలు పోసి కాల్చి చంపిన ఘటనలో బాధితురాలి మృతికి సంతాపం తెలిపారు. విద్యార్థిని చిత్రపటం వద్ద మౌనం పాటించి ఆమెను హత్య చేసిన కిరాతకున్ని కఠినంగా శిక్షించాలని విద్యార్థులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

వారి త్యాగాలు మరువలేనివి



దేవసాని ఆదిత్యారెడ్డి

అట్లూరు : పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని బద్వేలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు అనే పదానికి సేవా, త్యాగం, గంభీరం, తెగువ పర్యాయ పదాలన్నారు. ఏ అన్యాయం జరిగినా ఏ ఆపద జరిగినా ప్రజలకు ముందుగా గుర్తు వచ్చేది పోలీసులేనన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. విపత్కర పరిస్థితుల్లో వారు కుటుంబాలకు సైతం దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థపై ఎంతో గౌరవం ఉందన్నారు.

రేపు మృత్యుంజయ హోమం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమార్చనలు, లోకకళ్యాణార్థం మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

రేపు 'పొలం పిలుస్తోంది'

అట్లూరు : మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బద్వేలు వ్యవసాయ డివిజన్ వ్యవసాయ సహాయకులు ఎం.నాగరాజు తెలిపారు. బద్వేలు మండల పరిధిలోని కొత్త రాఘవరెడ్డి పేటలో, అట్లూరు మండల పరిధి కొండూరు, కొండూరు బీసీ కాలనీ, గోపవరం మండల పరిధి శ్రీనివాసపురం, గోపవరం గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కనుక వ్యవసాయ అధికారులు, సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళా రైతులు పాల్గొనాలని కోరారు.

అంధుల పాఠశాల వజ్రోత్సవ వేడుకలు

కడప ఎడ్యుకేషన్ : కడప శంకరాపురంలోని ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేసి 75 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ నెల 25, 26 తేదీలలో పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వి.ఎబినేజర్ తెలిపారు. ఈ వేడుకులకు మొదటి రోజున ముఖ్య అతిథులుగా నగర మేయర్ సురేష్‌బాబు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ బాలక్రిష్ణయాదవ్‌లు విశిష్ట అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అదితిసింగ్, నగరపాలక కమిషనర్ మనోజ్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు క్రిష్ణకిషోర్, డిప్యూటీ డీఈఓ రాజగోపాల్‌రెడ్డి, ఎంఈఓ గంగిరెడ్డి, మదర్ ఇండియ కరస్పాండెంట్ గంగిరెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే 26వ తేదీ ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రీడా, రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, విశిష్ట అతిథిలుగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అతిథిసింగ్, ఎస్పీ హర్షవర్ధన్‌రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర సంచాలకులు సూర్యప్రకాష్‌రెడ్డి, ఆర్‌జేడీ శ్యాముల్, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు క్రిష్ణకిషోర్, ఐఈడీ కో ఆర్డినేటర్ కేశవరెడ్డి, పాఠశాల స్థలదాత వారసులు హర్షలు వస్తున్నట్లు తెలిపారు. కావున పాఠశాల పూర్వపు విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించిన దాతలు, శ్రేయోభిలాషులు, పూర్వపు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొనాలని కోరారు.

ఉచిత బస్సు హామీ అమలెప్పుడు?



బస్సులో మహిళలతో మాట్లాడుతున్న అన్వర్

పోరుమామిళ్ల : కూటమి ప్రభుత్వం మహిళలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నదని పీసీసీ సభ్యులు డాక్టర్ అన్వర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన అమగంపల్లె వరకు బస్సులో ప్రయాణించి మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 4 నెలలయినా ఉచిత బస్సు అమలు చేయలేదన్నారు. తెలంగాణ, కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేశారన్నారు. మూడు సిలిండర్లు, అమ్మకు వందనం పథకాలు అమలు చేయలేదన్నారు. ఎన్నికల ముందు మహిళలను హామీలతో ఊదరగొట్టి అధికారం దక్కగానే హామీలపై ప్రజల దృష్టి మరల్చేందుకు అనవసర ఆరోపణలతో కాలం వృథా చేస్తున్నారన్నారు. అమలు చేసే సత్తా లేనపుడు ఎందుకు వాగ్దానాలు చేశారని ప్రభుత్వ నాయకులను ఆయన ప్రశ్నించారు.

మానవాళి మనుగడకు మొక్కలు అవసరం



వరికుంట్లలో మొక్కలు నాటుతున్న రామకృష్ణారెడ్డి

కాశినాయన : మండలంలోని వరికుంట్ల ఎస్టీ కాలనీలో సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలే ఆధారమన్నారు. ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవిత కాలంలో పది మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు రత్నాకర్, రంగరాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వీర జవాన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి

బ్రహ్మంగారిమఠం : మావోయిస్టుల మందుపాతరకు బలైపోయిన యువ జవాన్ కొడవటికంటి రాజేష్(36) కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి సోమవారం కోరారు. తోట్లపల్లె పంచాయతీ పాపిరెడ్డిపల్లె ఎస్సీకాలనీలో రాజేష్ భౌతిక కాయానికి నివాళులర్పించేందుకు ఎంపీ అవినాష్‌రెడ్డితోపాటు ఆయన వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేష్ పిల్లలు పెద్దచదువుల వరకూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చెప్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రాజేష్ భార్యకు బి.మఠం మండలంలోనే ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, బి.మఠం ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, బి.మఠం మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, జిల్లా వ్యవసాయ మాజీ సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, బి.మఠం సింగిల్ విండో అధ్యక్షుడు బొగ్గల సుబ్బారెడ్డి, తోట్లపల్లె సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మిదేవి, సోమిరెడ్డిపల్లె సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, దువ్వూరు శంకర్‌రెడ్డి, ఖాజీపేట రాఘవరెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ



వైద్యసిబ్బందితో సమావేశమైన అధికారులు

పోరుమామిళ్ల : మండలంలోని టేకూరుపేట పీహెచ్‌సీని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీపీయంఓ శశిభూషణ్‌రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి, డీపీఓ నారాయణ, ఎఎస్ఓ జాకొబ్ బృందం ఆసుపత్రి రికార్డులు పరిశీలించి, వైద్యులను ప్రశ్నించారు. కౌమార దశ విద్యార్థులకు రక్త పరీక్షలు చేయించారు. గర్భిణీ మహిళలకు పరీక్షలు చేయించారు. వైద్యులు మేరీ ఎల్లా, జయరాములు, కరిష్మాలను ఆసుపత్రి పనితీరుపై, మందులపై, రోగులకు అందుతున్న సేవల గురించి అడిగారు. ఆరోగ్య విద్యాధికారి సాధు వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది నిర్మల, రఘురాములు, సరస్వతి, నాగమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



హర్షితను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్‌ఈ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కె.హర్షిత జాతీయస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైంది. నవంబర్ 26 నుంచి చెన్నైలోని అళగప్ప యూనివర్సిటీలో జరిగే దక్షిణాది రాష్ట్రాల అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నమెంటులో జేఎన్‌టీయూఏ జట్టు తరపున హర్షిత ఆడనుంది. ఈ విద్యార్థినిని ప్రిన్సిపాల్ రామసుబ్బమ్మ, కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూర్, రవీంద్రారెడ్డి, కో డైరెక్టరు శైలూష, హెచ్‌ఓడీఈలు ప్రకాష్‌రావు, మహ్మద్ జాబీర్, యాకూబ్ అలీ, విజయమ్మ తదితరులు అభినందించారు.

నేటి నుంచి ఆధార్ శిబిరాలు

బద్వేలు అర్బన్ : పట్టణంలోని గాంధీనగర్, మడకలవారిపల్లె, పూసలవాడ, కోటవీధి, గుంతపల్లె సచివాలయాల్లో మంగళవారం నుంచి ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగే ఈ క్యాంపులో కొత్త ఆధార్ కార్డులు, పదేళ్ళు దాటిన వారికి బయోమెట్రిక్ అప్‌డేట్, అడ్రసు, వయస్సు, పేరు మార్పులు, ఫోన్ నెంబర్ అప్‌డేట్, ఐదేళ్ళలోపు చిన్నారులకు బాల ఆధార్ కార్డుల జారీ వంటి సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రోడ్లను నాణ్యతగా నిర్మించాలి



మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, పక్కనే ఎంపీడీఓ రామానుజం

చాపాడు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో నిర్మించే సిమెంట్ రోడ్లను సకాలంలో నాణ్యతగా నిర్మించాలని ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో సోమవారం ఎంపీడీఓ రామానుజం అధ్యక్షతన సిమెంట్ రోడ్ల నిర్మాణాలపై కాంట్రాక్టర్లు, గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్డీ మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో రూ.1.79 కోట్ల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. నవంబర్ నెల చివరి నాటికి పనులన్నీ పూర్తి కావాలని, ప్రభుత్వ నిబంధనల మేరకూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. రోడ్ల పనులు అనంతరం క్వాలిటీ కంట్రోల్ వారు పరీక్షలు నిర్వహిస్తారని దీనికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నం కాకుండా రోడ్లు వేయాలన్నారు. సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు ఇసుక కొరత ఉందని కాంట్రాక్టర్లు అధికారుల దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్వారీల నుంచి ఇసుకను సరఫరా చేసుకోవాలని ఉపాధి ఏపీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలియజేశారు.

మినుములో విత్తన శుద్ధి ఎంతో మేలు



మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ ఎం.బాలకృష్ణ

మైదుకూరు : మినుము పంట సాగులో విత్తన శుద్ధి ఎంతో మేలని మండలంలోని వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.బాలకృష్ణ అన్నారు. కేంద్రంలో సోమవారం రైతులకు మినుము పంట సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ మినుములో విత్తన శుద్ధి, పొలం తయారీ, పోషక యాజమాన్యం, చీడపీడలు నివారణ గురించి వివరంగా తెలిపారు. కార్యక్రమంలో మినుము సాగులో వివిధ రసాయనాల ఉపయోగాలు, డ్రోన్ వినియోగం గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. కేవీకే శాస్త్రవేత్తలు ఫిరోజ్ హుస్సేన్, కాంతిశ్రీ, కోరమండల్ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, నర్సిరెడ్డి, లింగారెడ్డి, వనిపెంట ఎఫ్‌పీఓ చైర్మన్ బాలనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగూర్

ప్రొద్దుటూరు కల్చరల్ : బద్వేలులో మైనర్ బాలికను హత్య చేసిన ఘటనలో ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలని నూర్‌బాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకుడు నాగూర్ పేర్కొన్నారు. స్థానిక నూర్‌బాషా దూదేకుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దస్తగిరమ్మ అనే మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించడంతోపాటు, దహనం చేసిన ఘటన అమానుషమన్నారు. సమాజంలో ఇలాంటి ఘటనలు ఎక్కువగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపైనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టంలో మార్పులు తెచ్చి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దస్తగిరమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు గొడిగెనూరి పీరయ్య, మద్దూరు ధర్మేంద్ర, దుత్తలూరు బాలచంద్రుడు పాల్గొన్నారు.

మహిళలపై అత్యాచారాలు, దాడులు ఆగడం లేదు



హరిత

ప్రొద్దుటూరు : మహిళలపై అత్యాచారాలు, దాడులు ఆగడం లేదని రాయలసీమ విద్యార్థి సంఘం అధ్యక్షురాలు హరిత అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 'రాష్ట్ర ప్రభుత్వం హోం మంత్రిగా మహిళను నియమించామని చెప్పడమే తప్ప ఆచరణలో చర్యలు కనిపించడం లేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా మహిళలపై దాడులు, అత్యాచారాలు ఆగలేదు. విద్యార్థులు, మహిళలపై రాష్ట్రంలో తరచూ అత్యంత పాశవికంగా, ఆటవికంగా లైంగిక దాడి చేస్తున్నారు. మహిళలు ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నా కామాంధుల కబంద హస్తాల్లో చితికిపోతున్నారు. విజయవాడ, మదనపల్లెతోపాటు నిన్న బద్వేలులో జరిగిన సంఘటనే ఇందుకు ఉదాహరణ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలి. ప్రధానంగా సెక్స్ రాకెట్, పోర్న్ వీడియోస్, అసభ్యకరంగా వచ్చే చిత్రాలను ప్రభుత్వాలు గుర్తించి విద్యార్థుల మెదళ్లలో విషబీజాలు చేధించినప్పుడే నివారించవచ్చు. అఘాయిత్యానికి గురైన కుటుంబానికి న్యాయం చేస్తాం, సంఘీభావం ప్రకటిస్తామని చేతులు దులుపుకొంటున్నారే తప్ప చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లేదు' అని ఆమె వివరించారు.

గొర్రెలకు నట్టల నివారణ మందు



గొర్రెకు నట్టల నివారణ మందు తాపిస్తున్న డాక్టర్ వెంకటసుబ్బయ్య

బి.కోడూరు : మండలంలోని తంగేడుపల్లెలో సోమవారం బి.మఠం పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటసుబ్బయ్య సుమారు 950 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. మండలంలో సుమారు 50130 గొర్రెలు, మేకలు ఉండగా ఇప్పటి వరకు 13500 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకుడు గురయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : కళాశాలలో చదివే విద్యార్థులు 2024–25 విద్యాసంవత్సరానికి పోస్టుమెట్రిక్ రెన్యూవల్, స్కాలర్‌షిప్‌ల కోసం కళాశాల జ్ఞాన భూమి వెబ్‌సైట్‌లో ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి.గురుప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు దరఖాస్తు చేసిన వెంటనే బయోమెట్రిక్ వేయాలన్నారు. విద్యార్థుల దరఖాస్తులను కళాశాలల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌లు సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయానికి ఆన్‌లైన్‌లో వెంటనే పంపాలని కోరారు. కేంద్రప్రభుత్వ సామాజిక న్యాయం సాధికార మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కళాశాలల్లో చదివే ఎస్సీ విద్యార్థులందరూ సమీపంలోని పోస్టాఫీసులో ఐపీపీబీ అకౌంట్ తెరవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్‌లు పోస్టుమెన్ సహకారంతో ఐపీపీబీ అకౌంటు తెరవడానికి క్యాంపులు నిర్వహించాలని పేర్కొన్నారు.

పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోండి

మైదుకూరు : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్‌షిప్ పొందేందుకు ఈనెల 30వ తేదీలోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.సరస్వతి తెలిపారు. సోమవారం మైదుకూరులో ఆమె మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న అర్హులైన విద్యార్థులు వెంటనే కళాశాల జ్ఞాన భూమి వెబ్‌సైట్‌లో వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఆయా కళాశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థుల పేర్లు రెన్యువల్ చేస్తూ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి జిల్లా సంక్షేమ శాఖ ఆన్‌లైన్‌లో విద్యార్థుల దరఖాస్తులను పంపాలని కోరారు. కాగా కళాశాల విద్యార్థులు సమీపంలోని పోస్టాఫీస్‌లో ఐపీపీబీ ఖాతాను తెరవాలని తెలిపారు. ఇందు కోసం కళాశాలలో ప్రిన్సిపాల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అకౌంట్‌కు లింక్ కాగానే స్కాలర్‌షిప్ అమౌంట్ క్రెడిట్ అవతుందన్నారు. అనంతరం విద్యార్థులు తమ స్కాలర్‌షిప్ అమౌంట్‌ను పోస్టాఫీసులో లేదా పోస్ట్‌మెన్ వద్ద యూపీఐ ద్వారా తీసుకోవచ్చని వివరించారు.

రైల్వేస్టేషన్‌లో సమస్యలను పరిష్కరించండి



గుంతకల్లు డివిజన్ డీఆర్‌ఎంకు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఎరికలరెడ్డి

ఎర్రగుంట్ల : స్థానిక రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఎరికలరెడ్డి సోమవారం గుంతకల్ రైల్వే శాఖ ప్రధాన కార్యాయంలో డివిజన్ డీఆర్‌ఎంను కలసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైన్లు వస్తున్న సమయంలో ట్రైన్ బోగీల నంబర్లు తెలిసేలా డిజిటల్ సదుపాయం కల్పించాలని, రైల్వేస్టేషన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని పొడగించాలని కోరారు. అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. 1, 2 రైల్వే ప్లాట్‌ఫాంలలో తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్లాట్‌ఫాం వద్ద ఏర్పాటు చేసిన ప్రైవేటు దుకాణాలలో అధిక ధరలకు అమ్ముతున్నారని దీనిన్ని నిరోధించాలని కోరారు. వాహనాల పార్కింగ్ టెండర్లు పొందిన వ్యక్తి తనకు ఇష్టమొచ్చిన రీతిలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారని తెలిపారు

హామీలను నెరవేర్చాలి

ఎర్రగుంట్ల : కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీసీ సంఘం నేతలు డిమాండ్ చే శారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎస్టేట్ కార్యలయంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలకు బీసీ రక్షణ చట్టంను రూపొందించి వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.